145) మలహరి

ప॥ కొన మొదలేదో గుఱిగాన రౌరులు। మునుకొనుసంసారమోహాంధమందు॥

చ॥ తలచును బ్రహ్మాండతతులకు నవ్వల। తలచేటిజీవుడు తా నణువు।
అలరినయాసల ననలును గొనలను। వెలసీ సంసారవృక్షములోన॥

చ॥ పుట్టును బొదలును భువి బహురూపుల। పుట్టేటియాతడు పొరి నొకడే।
వొట్టుక యీదును వుభయకర్మముల। చట్టడుసంసారసాగరములను॥

చ॥ తగులు నన్నిటా తనుభోగంబుల। తగిలేటిపురుషుడు తా ఘనుడు।
నిగిడి శ్రీవేంకటనిలయుడు గతైతే। అగపడ సంసారనందమందు॥